**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.10.12.2017.**

# మోటారు సైకిళ్ళ దొంగతనాలకు పాల్పడే ఇద్దరు నిదితులు (వారిలో ఒక జువనైల్) అరెస్ట్

***వారి వద్ద నుండి సుమారు రూ. 2 లక్షల 20 వేలు విలువైన 10-మోటారు సైకిళ్ళ స్వాధీనం***

ఈ మధ్య కాలంలో నగరంలో జరుగుతున్న దొంగతనాలపై ప్రత్యేక దృష్టిసారించిన నగర పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపిఎస్ గారి ఆదేశాల మేరకు సిసిఎస్ పోలీసువారు దొంగతనాల నియంత్రణ నిమిత్తం పోలీసు గస్తీని ముమ్మరం చేయడంతోపాటు పాత నేరస్తులు, జైలునుండి విడుదల అయిన నేరస్తులు, అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై నిఘా ఏర్పాటు చేయడం జరిగింది.

ఈ నేపథ్యంలో ది.10.12.2017న విజయవాడ సి.సి.యస్ పోలీసులకు అందిన సమాచారం మేరకు ఇద్దరు వ్యక్తులు 1) కృష్ణాజిల్లా, తోట్లవల్లూరు, గరికిపర్రుకు చెందిన కందుల లక్ష్మీ నారాయణ (19)ను, విజయవాడ, పెనమలూరు సెంటర్ వద్ద మరియు 2) విజయవాడ, మధురానగర్, కొబ్బరితోటకు చెందిన 17 సంవత్సరాల జువనైల్‌ను మధురానగర్ సెంటర్ వద్ద అనుమానాస్పదంగా సంచరిస్తుండగా వీరిద్దరిని అదుపులోనికి తీసుకొని విచారించడం జరిగింది.

1) విచారణలో పై నిందితుల్లో మొదటి వాడైన కందుల లక్ష్మీ నారాయణ (19) వ్యవసాయం చేస్తాడు చెడు వ్యసనాలకు అలవాటుపడి సంపాదించిన సాంపాదన తన వ్యవసనాలకు చాలక తేలికగా సంపాదించాలని ఈ క్రమంలో విజయవాడ పరిసర ప్రాంతాలలో తిరుగుతూ వివిధ ప్రాంతాల్లో పార్కింగ్ చేసిన మోటారు సైకిళ్ళను మారుతాళాలు ఉపమోగించడం ద్వారా దొంగతనాలకు పాల్పడటం జరిగింది. ఈ క్రమంలో ది.15.10.2016వ తేది మాచవరం పోలీస్‌స్టేషన్ పరిధిలో మారుతీనగర్, కీర్తీవైన్స్ దగ్గర పార్క్ చేసిన బజాజ్ డిస్కవర్ బైకును-1, ది.20.03.2017వ తేది ఉంగుటూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో మానికొండ చిన్నబ్బాయి గారి దిబ్బ దగ్గర పార్క్ చేసిన బజాజ్ ఫల్సర్ బైకును-1, ది.30.03.2017వ తేది సత్యన్నారాయణపురం పోలీస్‌స్టేషన్ పరిధిలో కొత్త సుబ్బారావు వీదిలో పార్క్ చేసిన హోండా ట్విస్టర్ బైకును-1, ది.16.10.2017వ తేది నున్న పోలీస్‌స్టేషన్ పరిధిలో సొసైటీ గోడాం దగ్గర పార్క్ చేసిన హోండా షైన్ బైకును-1, ది.08.11.2017వ తేది పెనమలూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో కానూరు, శాంతీనగర్, రామసాయి అపార్ట్‌మెంట్ దగ్గర పార్క్ చేసిన సుజికీ యక్సెస్ బైకును-1 దొంగిలించినట్లు వెల్లడి అవ్వగా నిందితుడిని అరెస్టుచేసి రూ.90,000 వేలు విలువచేసే మొత్తం-5 బైకులను స్వాధీనం చేసుకోవడం జరిగింది.

(మిగతాది రెండవ పేజీలో...)

2) పై నిందితుల్లో రెండవ వాడైన మధురానగర్, కొబ్బరితోటకు చెందిన 17 సంవత్సరాల జువనైల్ పైయింటింగ్ పనిచేస్తాడు చెడు వ్యసనాలకు అలవాటు పడి తేలిక డబ్బులు సంపాదించాలని ఈ క్రమంలో విజయవాడ పరిసర ప్రాంతాలలో తిరుగుతూ బైకు దొంగతనాలు చేసి వాటి ద్వారా వచ్చే నగదుతో జల్సాలు చేయ్యాలనుకున్నాడు ఈ క్రమంలో మారుతాళాం ఉపయోగించి మాచవరం పోలీస్‌స్టేషన్ పరిధిలో వివిద తేదీలలో-3 మోటారు బైకులను ది.27.09.2017వ తేది గవర్నమెంట్ హాస్పటల్ అవుట్‌పోస్ట్ దగ్గర పార్క్ చేసిన బజాజ్ డిస్కవర్‌ను, ది.12.11.2017వ తేది మాచవరం, దుగ్గిరాల బలరామకృష్ణయ్య వీధిలో పార్క్ చేసిన హోండా షైన్‌ను, ది.04.11.2017వ తేది మాచవరం, చుట్టుగుంట, ఆర్.ఎల్.పి బార్‌దగ్గర పార్క్ చేసిన హీరో గ్లామర్ మోటారు బైకులను, సత్యన్నారాయణపురం పోలీస్‌స్టేషన్ పరిధిలో ది.19.10.2017వ తేది గాంధీనగర్ ఐనాక్స్ సెంటర్ వద్ద పార్క్ చేసిన హోండా యాక్టివాను-1, సూర్యారావుపేట పోలీస్‌స్టేషన్ పరిధిలో ది.25.11.2017వ తేది తాడేపల్లివారి వీధిలో పార్క్‌చేసిన హీరో ప్యాషన్ ప్రో మోటారు బైకును-1 దొంగిలించినట్లు వెల్లడి అవ్వగా జువనైల్‌ను అదుపులోకి తీసుకుని రూ.1 లక్ష 30 వేలు విలువ చేసే మొత్తం-5 బైకులను స్వాధీనం చేసుకొవడం జరిగింది.

ఈ నేపథ్యంలో బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసులు నమోదు చేసి దర్యాప్తు నిమిత్తం సి.సి.ఎస్ పోలీసువారికి పంపగా సి.సి.ఎస్ పోలీసువారు పాత నేరస్థులు మరియు అనుమానితుల పైన నిఘా పెట్టగా ఈ క్రమంలో సిసిఎస్ పోలీస్‌వారికి రాబడిన సమాచారం మేరకు 1) కందుల లక్ష్మీ నారాయణ (19), 2) మధురానగర్, కొబ్బరితోటకు చెందిన 17 సంవత్సరాల జువనైల్‌ను అదుపులోకి తీసుకుని వారి వద్దనుండి దొంగిలించిన-10 మోటారు సైకిళ్ళను స్వాధీనం చేసుకోవడం జరిగింది.

-- xx --